క్లుప్తంగా

చందుమహరాజ్‌కు ఘననివాళి



చందుమహరాజ్ సమాధి వద్ద పూలమాల వేస్తున్న నరేష్ మహరాజ్, నాయకులు

తాండూరు: దివంగత మంత్రి చందుమహరాజ్(చంద్రశేఖర్‌రావు)కు కుటుంబసభ్యులు, నాయకులు ఘననివాళులర్పించారు. మంగళవారం ఆయన వర్ధంతి సందర్భంగా బషీరాబాద్‌లో ఉన్న నివాసంలో జరిగిన కార్యక్రమంలో తనయుడు నరేష్ మహరాజ్, రాకేష్ మహరాజ్, అల్లుడు వెంకటేష్ మహరాజ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అభిమానులు, స్థానిక నాయకులు హాజరై నివాళులర్పించారు. అనంతరం నరేష్ మహరాజ్ మాట్లాడుతూ చందుమహరాజ్‌పై ప్రజల్లో అభిమానం ఇంకా పెరిగిందే తప్ప తగ్గలేదన్నారు. పేదల కోసం అహర్నిశలు పని చేశారని కొనియాడారు. ఈ ప్రాంతంలో సిమెంట్ కర్మాగారాలు, నాపరాతి పరిశ్రమలతో పారిశ్రామిక వాడగా గుర్తింపు పొందడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు.

తాగునీటి ఎద్దడిని నివారించండి



ఎంపీడీఓకు ఫిర్యాదు చేస్తున్న వ్యకాస నేతలు

దోమ: మండల పరిధిలోని రాకొండలో దళితవాడలో తాగునీటి ఎద్దడి నెలకొందని వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) మండలాధ్యక్షకార్యదర్శులు సత్యయ్య, రఘురాంలు అన్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి రవికి తెలిపినా స్పందించడం లేదని వాపోయారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని, నీటి ఎద్దడిని నివారించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, పెద్ద శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ నాయకుల చేరికలు

ధారూరు: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సమక్షంలో మంగళవారం పలువురు బీఆర్‌ఎస్ మైనారిటీ నాయకులు వికారాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు. అల్లిపూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ మైనారిటీ నాయకులు లాల్ మహమ్మద్, గోరెమియా, సలీంపాష, పాషామియా, దస్తగీర్, బషీర్, అహ్మద్, చాన్‌పాష, మైమూద్ మియాలకు కండువాలు కప్పి ఆయన ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు గంధం హన్మయ్య, శ్రీశైలమ్మ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం అల్లూరి



అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీజేవైఎం నాయకులు

కేశంపేట: మాన్యం వీరుడు, స్వాతంత్య్ర సమర యోధుడు అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతిని మండల కేంద్రంలో బీజేవైఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి శివాజీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్లూరి సీతారామరాజు మరణించి వంద సంవత్సరాలు గడిచినా నేటికీ ఆయన స్ఫూర్తి యువతకు ఆదర్శం అని అన్నారు. యువత ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జంగయ్య చారి, సందీప్, బాలస్వామి, కృష్ణ, పాండురంగారెడ్డి, శ్రీను, రవిచారి, శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మ బోనాలు

చేవెళ్ల: మండలంలోని కమ్మెట గ్రామంలో మంగళవారం ఎల్లమ్మ బోనాల ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు యువకుల కేరింతలతో బోనాల ఊరేగింపు కనుల పండువగా సాగింది. మహిళలు బోనాల ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని పూజలు చేశారు.



బోనాల ఊరేగింపు



బురాన్‌పూర్ రోడ్డు మలుపు

జరభద్రం

ఈ మలుపులు ప్రమాదకరంగా మారాయి. సూచికబోర్డులు లేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మండలంలోని జాతీయ రహదారి 163, దుద్యాల మండల పరిధిలో మహబూబ్‌నగర్–చించోలి జాతీయ రహదారిగా మారింది. కాగా బొంరాస్‌పేట, దుద్యాల మండలాల పరిధిలో చాలా చోట్ల రోడ్ల మలుపులు వాహనదారులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇక్కడ సూచిక బోర్డులు,వేగాన్ని నిరోధించే స్పీడ్ బ్రేకర్‌లు లేవు. పైగా రోడ్డుకిరువైపులా పిచ్చి చెట్లు పెరిగి ప్రమాదకరంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. – బొంరాస్‌పేట



సూచిక బోర్డు లేని లగచర్ల రోడ్డు మలుపు

నిధులకు మోక్షమెప్పుడు?

పీహెచ్‌సీ జాతీయ స్థాయి గుర్తింపు పొందింది. దీంతో నిధులొస్తాయి.. రోగులకు మరిన్ని సేవలు అందుబాటులోకి వస్తాయని అందరూ ఆనందించారు. కానీ ఆ సంతోషం ఎక్కువ కాలం నిలువలేదు. ఎన్‌క్యూఎస్‌కు ఎంపిక చేసి రెండేళ్లయినా నిధులు విడుదల కాకపోవడంతో వైద్యబృందం, ప్రజలు ఆందోళన చెందుతున్న పరిస్థితి దౌల్తాబాద్‌లో కనిపిస్తుంది.

- దౌల్తాబాద్ ఆరోగ్య కేంద్రానికి ఎన్‌క్యూఏఎస్ గుర్తింపు
- రెండేళ్లయినా విడుదల కాని ప్రత్యేక నిధులు
- ఇబ్బందుల్లో వైద్యసిబ్బంది



దౌల్తాబాద్ పీహెచ్‌సీ

దౌల్తాబాద్: ప్రజలకు వైద్య సేవలందించడంలో జాతీయ స్థాయి ప్రమాణాలను పాటించే ఆస్పత్రుల అభివృద్ధికి నిధులు మంజూరు కావడం లేదు. ప్రతి ఏడాది నిధులు మంజూరు కావాల్సి ఉండగా రెండేళ్లుగా చిల్లి గవ్వ రాలేదు. ప్రతి సంవత్సరం కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎన్‌క్యూఏస్(నేషనల్ క్వాలిటీ ఆస్సురెన్స్ స్టాండర్డ్స్) బృందం ఎంపిక చేస్తుంది. ఇలా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపిక చేశారు. బృందం పర్యవేక్షణకు వచ్చిన సమయంలో పీహెచ్‌సీని జాతీయ వైద్య ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలి. అందుకోసం వైద్యాధికారులు అధికంగానే వెచ్చించారు. ఎన్‌క్యూఏఎస్‌కు ఎంపిక చేసి రెండేళ్ల గడుస్తున్నా నిధులు మంజూరు కాకపోవడంతో వైద్యాధికారులపై తీవ్ర ఆర్థిక భారం పడుతుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులను మంజూరు చేయాలని వైద్యాధికారులు కోరుతున్నారు.

> **త్వరలో నిధులొస్తాయి**
>
> ఎన్‌క్యూఏఎస్ బృందం ఎంపిక చేసి పీహెచ్‌సీలకు అందించి ప్రత్యేక నిధులు ఇంత వరకు విడుదల కాలేదు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే విడుదలయ్యే అవకాశం ఉంది.
>
> – రతన్‌లాల్, వైద్యాధికారి, దౌల్తాబాద్

ఎంపికైతే ఉపయోగం ఏమిటి?

ఎన్‌క్యూఏఎస్ బృందం పీహెచ్‌సీని ఎంపిక చేస్తే 4 సంవత్సరాల వరకు పీహెచ్‌సీ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కేటాయిస్తుంది. పీహెచ్‌సీ పరిధిలోని జనాభా హెల్త్ సబ్ సెంటర్ల ప్రతిపాదన నిధులను మంజూరు చేస్తుంది. రూ. 2.75 లక్షల నుంచి 4 లక్షల వరకు నాలుగేళ్ల పాటు కేటాయిస్తుంది. కానీ రెండేళ్లుగా నిధుల మంజూరుకు మోక్షం లభించడం లేదు. కేటాయించిన నిధుల్లో నుంచి నిర్వహణ ఖర్చులు, అభివృద్ధి పనులకు వినియోగించుకోవచ్చు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పాలకులు స్పందించి ప్రత్యేక నిధులు విడుదలయ్యేలా చూడాలని వైద్యులు కోరుతున్నారు.

పోషకాహారంతో రక్తహీనతకు చెక్

మాతాశిశు సంక్షేమ ప్రోగ్రాం ఆఫీసర్ సాయిబాబా

యాలాల: గర్భిణుల్లో రక్తహీనత నివారణకు పోషక ఆహారాలు తీసుకోవాలని మాతా శిశు సంక్షేమ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయిబాబా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమం అమలు తీరును ఆయన పరిశీలించారు. గర్భిణులకు ఆస్పత్రిలో అందుతున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గర్భిణులు రక్తహీనత లేకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. కాన్పులను ప్రభుత్వ ఆస్పత్రిల్లో చేయించుకోవాలన్నారు. ఇక్కడ మెరుగైన వసతులను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి అనూష, సీహెచ్‌ఓ చంద్రశేఖర్, సిబ్బంది విజయా, శోభారాణి, లక్ష్మీ, భువనేశ్వరి, స్రవంతి, మంజూల, బసయ్య, సిద్దయ్యా ఉన్నారు.



యాలాల: గర్భిణులతో మాట్లాడుతున్న సాయిబాబా

కాసానిని ఆశీర్వదించండి



తాండూరు రూరల్: అంతారంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



బొంరాస్‌పేట: రేగడిమైలారంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తాండూరు రూరల్: చేవెళ్ల ఎంపీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం మండల పరిధిలోని నారాయణపూర్, అంతారం, చెన్‌గేష్‌పూర్, చెంగోల్, బెల్కటూర్, కరన్‌కోట్‌ల్లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదన్నారు. పాలకులకు 6 గ్యారంటీలు అమలు చేయడం సాధ్యం కావడం లేదని విమర్శించారు. బడుగు, బలహీన వర్గాల బిడ్డ కాసానిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రంజిత్‌రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండాను సైతం నమ్మి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, నాయకులు యాదప్ప, నాగప్ప, శాంతు, జీవరత్నం, ప్రకాష్, నరేందర్‌రెడ్డి, రాంలింగారెడ్డి, రాకేష్, వసంత్, హేమంత్, మధన్‌మోహన్, శకుంతల, రాములు ఉన్నారు.

అనంతగిరి: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు పాటు పడే బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ వికారాబాద్ పట్టణాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి పిలుపు ఇచ్చారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపులో భాగంగా వికారాబాద్ పట్టణంలోని శివారెడ్డిపేటలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కడియాల వేణుగోపాల్, జిల్లా నాయకులు దత్తు, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

బొంరాస్‌పేట: బీఆర్‌ఎస్ ప్రచార జోరుగా సాగుతోంది. మండల పరిధిలోని మెట్లకుంట, తుంకిమెట్ల, రేగడిమైలారం తదితర గ్రామాలు, ఆయా గిరిజన తండాల్లో పార్టీ శ్రేణులు ప్రచారం ముమ్మరం చేశారు. పార్టీ కరపత్రాలు, కండువాలు పంపిణీ చేశారు. మెట్లకుంటలో మాజీ సర్పంచ్ నారాయణ, బీసీ సెల్ మండలాధ్యక్షుడు రవిగౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు బండ శ్రీనివాస్ పాల్గొన్నారు. తుంకిమెట్లలో మల్లేశ్‌గౌడ్ తదితర నాయకులు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. రేగడిమైలారంలో గ్రామ అధ్యక్షుడు శ్యామలయ్యగౌడ్, గోవింద్‌రెడ్డి, శేఖర్, వెంకట్రాములు, నరేశ్ తదితరులు ప్రచారంలో ఉన్నారు.

బంట్వారం: ముదిరాజ్ కులస్తుల ముద్దు బిడ్డ చేవేళ్ల లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ యూత్ విభాగం మండలాధ్యక్షుడు గాలి బల్వంత్ అన్నారు. మంగళవారం ఆయన తొర్మామిడిలోని ముదిరాజ్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కాలనీవాసులతో మా ట్లాడారు. జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీలతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అనంతగిరి: బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద అన్నారు. మంగళవారం వికారాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌కు ప్రజలు అండగా ఉండి కాసానిని మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాంరెడ్డి, పురుషోత్తంరెడ్డి, సత్తయ్య, శివకుమార్ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసిన ఆర్డీఓ మాధవరావు



సెల్ఫీ పాయింట్ వద్ద ఆర్డీఓ వెంకట మాధవరావు

షాద్‌నగర్: ఆర్డీఓ వెంకట మాధవరావు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మంగళవారం ఆయన ఓటు వేశారు. అనంతరం కేంద్రంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ఆయన ఫొటో దిగారు.

మాధురికి డాక్టరేట్

మొయినాబాద్‌రూరల్: చైతన్య యూనివర్సిటీ విద్యార్థి పందిరి మాధురి డాక్టరేట్ పొందారు. మంగళవారం చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీ ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ ఆచార్య ఆర్.కిష్టఫర్ ఆమెకు అందజేశారు. రసాయన శాస్త్ర విభాగంలో.. సింథాసిస్, క్యారెక్టరైజేషన్ ఆఫ్ నోవేల్ బెంజ్ ఇమిడా జోల్స్ అండ్ పినోక్సలిన్ మొయిటీస్ ఫేర్ బయోలాజికల్ యాక్టివిటీపై ప్రొఫెసర్ బి.శ్రీనివాస్ పర్యవేక్షణలో ఆమె పరిశోధన చేయగా.. డాక్టరేట్ వరించింది.

విశ్వేశ్వర్‌రెడ్డిది క్లీన్ ఇమేజ్

అనంతగిరి: లోక్‌సభ ఎన్నికల బ్యాలెట్‌లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేరు రెండో నంబర్‌లో ఉందని, ప్రజలంతా తప్పకుండా ఓటేసి గెలిపించాలని ఆయన సతీమణి సంగీతారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్కరి గుండెల్లో నరేంద్రమోదీ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకుపోతున్న ఆయన్ను మూడోసారి ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. ఇటు మోదీ అటు కొండా ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకులన్నారు. ప్రచారంలో వికారాబాద్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు యాస్కి శిరీష, మాజీ కౌన్సిలర్ సుచరితారెడ్డి పాల్గొన్నారు.

ప్రచారం

బంట్వారం: బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ గీతా సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశంగౌడ్ ప్రజలను కోరారు. బంట్వారంలో మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేవేళ్లపై కాషాయ జెండా ఎగర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ , ప్రధాన కార్యదర్శి మల్లేశం పాల్గొన్నారు.

మర్పల్లి: బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కొండ తనయుడు బీజేపీ సీనియర్ లీడర్ విశ్వజిత్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశాడు. మంగళవారం మర్పల్లి సంత.. వ్యవసాయ మార్కెట్‌లో పార్టీ మండలాధ్యక్షుడితో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పార్టీ మండలాధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లేశ్‌యాదవ్, మండల ఇన్‌చార్జి నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ తదితరులున్నారు.



అనంతగిరి: నమూనా బ్యాలెట్‌ను చూపిస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి సంగీతారెడ్డి

చేరికలు

అనంతరం మండల పరిధిలోని దామస్తాపూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ మాజీ రైతుబంధు మండల సభ్యులు పట్లోళ్ల గోవర్దన్, గువ్వల పరుశరామ్, గడీల మోహన్‌రెడ్డి, పట్లోళ్ల నర్సింహారెడ్డి, శాపురం లాలయ్యతోపాటు వారి అనుచరులు మాజీ సర్పంచ్ యాదవరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. వీరికి విశ్వజిత్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి మల్లేశ్‌యాదవ్ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు.

11న జరిగే బహిరంగ సభకు తరలిరండి

ఈనెల 11న వికారాబాద్‌లో జరిగే బీజేపీ ఎన్నికల ప్రచార బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ నియోజకవర్గం కోఆర్డినేటర్ వడ్ల నందు.. పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

ఉరుములు మెరుపులతో వర్షం



మొయినాబాద్‌లో కురుస్తున్న వర్షం

ఉపశమనం చెందిన ప్రజలు

చేవెళ్ల: మండుటెండల నుంచి ప్రజలు ఉపశమనం పొందారు. మంగళవారం సాయంత్రం ఆకాశం మేఘావృతమై ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. కొన్నిచోట్ల వడగండ్లు సైతం పడ్డాయి. 3 గంటల పాటు ఈ వర్షం కురిసింది. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. కాగా, ఈదురుగాలుల ప్రభావానికి కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. గంటల కొద్దీ మండలంలో అంధకారం అలుముకుంది. విద్యుత్ తీగలు తెగిపోయినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. పలుచోట్ల చెట్లకొమ్మలు విరిగిపడ్డాయి.

మొయినాబాద్: మండల పరిధిలోని చిలుకూరు, పెద్దమంగళారం, మొయినాబాద్, సురంగల్, శ్రీరాంనగర్, వెంకటాపూర్, రెడ్డిపల్లి, చందానగర్, అప్పోజీగూడ, ఎలుకగూడ, కుత్బుద్దీన్‌గూడ, మోత్కుపల్లి తదితర గ్రామాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. సుమారు రెండు గంటల పాటు వర్షం పడటంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఈదురుగాలులకు ఆయా గ్రామాల్లోని మామిడి సాగు చేపట్టిన రైతులు నష్టపోయారు.

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని అమ్డాపూర్, బాకారం, ఎన్కెపల్లి, హిమాయత్‌నగర్, తోల్‌కట్ట, చిన్నమంగళారం, వీరన్నపేట్, ఎత్‌మార్‌పల్లి, నక్కలపల్లి, సజ్జన్‌పల్లి, చాకలిగూడ, ముర్తుజాగూడ, కాశీంబౌలి ఆయా గ్రామాల్లో సాయంత్రం వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులు రావడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం

ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

యాలాల: కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ ఉప సర్పంచ్‌లు, సీనియర్లు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తామన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను తప్పక అమలు చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో విశ్వనాథ్‌పూర్ సీనియర్ నాయకుడు అశోక్, మాజీ ఉప సర్పంచ్ శరణప్ప, బషీర్‌మియా తండా నాయకులు చందర్ నాయక్, రతన్‌నాయక్, బామ్లానాయక్ తండా నుంచి రవినాయక్ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

చేరికలు

మర్పల్లి: పలువురు బీఆర్‌ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరారు. తుమ్మలపల్లి గ్రామానికి చెందిన రాజు పటేల్, మన్నె పాండు, సురేష్, ప్రశాంత్, జయరాజ్, ప్రసాద్ గౌడ్, శేఖర్, అస్లామోద్దీన్, ఎండీ నబీ సాహెబ్, నాగేష్, ఎల్లయ్య, పసుల రాజు, కుమార్ మరో 30 మంది వరకు చేరారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుభాష్ యాదవ్, సనగారి కొండల్‌రెడ్డి సమక్షంలో మంగళవారం పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఉన్నారు.

రుణమాఫీ చేస్తాం

మోమిన్‌పేట: రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని ఆగస్టు 15 లోపు చేసి తీరుతామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శంకర్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎన్కేపల్లిలో పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా సీనియర్ నాయకుడు నరోత్తం రెడ్డితో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సురేందర్, చంద్రయ్య, నర్సింహులు, అశ్రఫ్ ఉన్నారు.



మర్పల్లి: స్పీకర్ ప్రసాద్‌కుమార్, సుభాష్‌యాదవ్, కొండల్‌రెడ్డి సమక్షంలో చేరిన నాయకులు

చేవేళ్లపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

మర్పల్లి: చేవేళ్ల లోక్‌సభ నియోజకవర్గంపై కాంగ్రెస్ జెండా ఎగర వేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిధిలోని కొత్లాపూర్, సిరిపురం, వీర్లపల్లి గ్రామాల్లో ఆ పార్టీ సీనియర్ నాయకులు రాములు యాదవ్, సుభాష్ యాదవ్, ఖలీమోద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌లతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో వినూతన రీతిలో ఉపాధి హామీ పథకంలో కూలీలు చేస్తున్న పని ప్రదేశాల వద్దకు వెళ్లి ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు లక్ష్మారెడ్డి, సురేష్, సీనియర్ నాయకులు పాండునాయక్, శేఖర్, మల్లేశ్‌యాదవ్ రాచన్న, వెంకట్ ఉన్నారు.

బూచన్‌పల్లి, కల్‌ఖోడలో..

మండల పరిధిలోని బూచన్‌పల్లిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్, కల్‌ఖోడలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఐనెల్లి రాచన్నలు పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు.

అనంతగిరి: కాంగ్రెస్‌లో చేరికలు కొనసాగుతున్నాయి. మంగళవారం కొటాలగుడెం మాజీ సర్పంచ్ రాములు నాయక్ తన అనుచరులతో కాంగ్రెస్‌లో చేరారు. నారాయణపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సుభాన్‌రెడ్డి, వార్డు మెంబర్ మల్లేశం, పీఏసీఎస్ డైరెక్టర్ చెన్నయ్య, వెంకట్‌రెడ్డి, రాములు, నర్సింహులు, శ్రీనివాస్, జంగయ్య, ప్రవీణ్ అనిల్‌తో పాటు పలువురు అనుచరులతో భారీ ఎత్తున మండల పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. మాజీ జెడ్పీటీసీ మైపాల్‌రెడ్డి, రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమని పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని రాజీవ్‌నగర్, ఆలంపల్లి తదితర వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎండీ హాఫీజ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్‌కుమార్, మాజీ కౌన్సిలర్ లంకా లక్ష్మీకాంత్‌రెడ్డి, బన్సీలాల్, శ్రీనివాస్‌గౌడ్, రెడ్యానాయక్, అనంత్‌రెడ్డి, బషీర్, ఆనంద్, రాజేందర్‌గౌడ్, బాదం అశోక్ పాల్గొన్నారు.

ధారూరు: మండల పరిధిలోని నర్సాపూర్‌లో మంగళవారం కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి బావమరిది లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.